నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 04 జనవరి 2025 పేజీలు 8

### ప్రతి ఒక్కరూ కళలను
## కళాకారులను ప్రోత్సహించాలి

- మాజీ రాజ్యసభ సభ్యులు టిజి.వెంకటేష్


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబ చేసే కలలను, కళాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. టీజీవీ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ పురథమ వార్షికోత్సవం, నృత్యజ్యోతి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కర్నూలు నగర శివారులోని ఇండస్ స్కూల్ లో మాంటిసోరి విద్యాసంస్థల సహకారంతో ఏర్పాటు చేసిన సౌత్ ఏషియా మిగతా 2లో

### ఇసుకను ప్రజలకు
## అందుబాటులో ఉంచాలి

- గనుల శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ముఖేష్‌కుమార్ మీనా


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జి.రంజిత్‌బాష

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తరీచ్‌లను ఎప్పటికప్పుడు గుర్తించి ఇసుకను ప్రజలకు అందుబాటులోకి ఉండేలా చర్యలు తీసుకోవాలని గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్‌మీనా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ఇసుక సరఫరాను అంశంపై గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జిల్లా కలెక్టర్లతో వీడియో మిగతా 2లో

### పైలెట్ శిక్షణతో మెరువనున్న
## కర్నూలు నగరం


ఫ్లైట్(ఫైల్‌ఫోటో)

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

భారతదేశంలోని అత్యుత్తమ పైలెట్ శిక్షణ సంస్థ అయిన ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ(ఓఎఫ్ఏఏ) దాదాపు మూడు దశాబ్దాలుగా 700మందికిపైగా పైలెట్లకు అత్యంత అర్మత కలిగిన మరియు అనుభవజ్ఞులైన బోధకులతో శిక్షణ అందించింది. ప్రస్తుతం మైసూర్ విమానాశ్రయంలో విస్తరిస్తున్ను కొత్త విమానాల సముదాయ మరియు అతిపెద్ద హంగర్లతో ఈ అకాడమీ ప్రపంచ ప్రమాణాలతో సమానంగా నాణ్యమైన శిక్షణు అందిస్తుంది. అటువంటి ఈ సంస్థ ఔత్సాహిక పైలెట్ల కల్లను సాకారం చేసేందుకు ఆ సంస్థడైరెక్టర్ ఆనంద్‌జాకబ్ వర్గీస్ కర్నూలు నగరాన్ని ఎంపికను సంస్థను స్థాపించడం ఎంతో గర్వించదగ్గ విషయం. ప్రస్తుతం ఈ సంస్థ డీజీసీఎ ఆమోదించిన కోర్సులను అందిస్తుంది. అలాగే ప్రపంచంలోని అత్యుత్తమ ఆధీకృత శిక్షణ కేంద్రమైన ఐఏటీఏ ద్వారా జాబ్ ఓరియంటెడ్ సర్టిఫైడ్ కోర్సులను అందిస్తుంది. ఈ శిక్షణా సంస్థ శిక్షణా తరగతులను నగరంలోని వెంకట రమణ కాలనీలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి శిక్షణను అందిస్తుందని ప్రాంతీయ మేనేజర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9951977099, 98485 77099 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## చిన్న వంగలి పాలసొసైటీ నామినేషన్లు వాయిదా

- వేసిన నామినేషన్ పత్రాలను చించి ధ్వంసం
- పాల సొసైటీ నామినేషన్ వద్ద ఉద్రిక్తత
- మోహరించిన పోలీసులు


సీఐలతో వాదోపవాదాలకు దిగిన దృశ్యం
చించిపడేసిన నామినేషన్ పత్రాలు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలంలోని చిన్న వంగలి పాల ఉత్పత్తి సహకార సంఘంకు ఎన్నికల ప్రక్రియ అనివార్యమైంది. ఇందులో భాగంగా డిసెంబర్ 31 ఎన్నికల నోటిఫికేషన్ పాల కేంద్రంకు అంటించడం జరిగింది. శుక్రవారం నామినేషన్ ఎన్నికల అధికారిసి.రామకృష్ణారెడ్డి, సహాయ ఎన్నికల అధికారులుగావై.నాగిరెడ్డి, పద్మయ్య నియమించారు. మిగతా 2లో

### విధుల పట్ల సచివాలయ అధికారుల
## నిర్లక్ష్యం


సచివాలయంలో ఖాళీగా ఉన్న కుర్చీలు

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఇది అవుకు గ్రామ సచివాలయం-2 పనితీరు
- ఎంపిడిఓ కార్యాలయానికి కూతవేటు దూరంలో

**అవుకుమేజర్,న్యూస్:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయానికి కూతవేటు దూరంలో గల అవుకు గ్రామ సచివాలయం – 2లో మొత్తం 8మంది అధికారులు ఉండగావారిలో 5మంది అధికారులు ఏ కారణం లేకుండా మిగతా 2లో

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చదువును విశ్లేషణాత్మకంగా, ప్రయోగాత్మకంగా తెలుసుకుని విద్యనభ్యసిస్తే ఉన్నత స్థితిలో రాణించగలుగుతారని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఎస్పీజి పాఠశాలలోని జిల్లాస్థాయి సదరన్ సైన్స్ ఫేర్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీఈఓ జనార్ధన్‌రెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు మిగతా 2లో

### విద్యార్థులు సృజనాత్మకతను
## పెంచుకోవాలి


వైజ్ఞానిక సదస్సులో విద్యార్థులు చేసిన ప్రాజెక్టు వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్, డీఈఓ జనార్ధన్‌రెడ్డిలు

## గ్రామాల్లో పారిశుధ్యం పడక

- గుంతలను తలపిస్తున్న అంతర్గత రోడ్లు
- సీజనల్ వ్యాధులు వ్యాప్తిస్తాయని ప్రజల ఆందోళన
- దుర్వాసనతో అవస్థలు పడుతున్న చిన్నారులు
- పట్టించుకోని పంచాయతీ అధికారులు

**బండిఆత్మకూరు , మేజర్‌న్యూస్ :** పల్లెల్లో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడపడితే అక్కడ మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. గ్రామాల్లో మురుగు కాల్వలు లేకపోవడంతో ఇళ్ళల్లోని నీరు రోడ్లపై పారి చెరువులను తలపిస్తున్నాయి. పట్టించుకోవాల్సిన ప్రజాప్రతినిదులు, అధికారులునిమ్మకునీరెత్తనట్లు ఉన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తిస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మిగతా 2లో


రోడ్డు పై ఉన్న మురుగునీటిలో మొక్కలు నాటుతున్న దృశ్యం

సూర్య



## ప్రతి ఒక్కరూ కళలను, కళాకారులను ప్రోత్సహించాలి

(మొదటి పేజి తరువాయి)

పీస్ కాన్ఫరెన్స్ ఇంటర్నేషనల్ యూత్ కల్చలర్ ఫెస్టివల్‌కు సంబంధించిన కరపపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల 12వతేదీన స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని సౌత్ ఏషియా పీస్ కాన్ఫరెన్స్ మరియు యూత్ కల్చరల్ ఫెస్టివల్‌ను 10, 11, 12వతేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి మన దేశానికి చెందిన 20రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, కళాకారులతో పాటు ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, నేపాల్, శ్రీలంక దేశాలకు చెందిన కళాకారులు హాజరుకానున్నారని టీజీ వెంకటేష్ తెలిపారు. ఇన్ని రాష్ట్రాల కళాకారులు, ఇన్ని దేశాల ప్రముఖులు కర్నూలుకు రావడం ఇదే మొదటిసారి అన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని కర్నూలుకు రావడం ఇదే మొదటిసారి అని, ఇటువంటి కార్యక్రమాన్ని కర్నూలు నగర ప్రజలందరూ ఆస్వాదిస్తూ అభినందించాలని టీజీ వెంకటేష్ కోరారు. మూడురోజులపాటు రజిగే ఈ కార్యక్రమాల విజయవంతం చేయడానికి తమ వంతు సహాయ, సహకారాలు ఇస్తున్నామన్నారు. కార్యక్రమ నిర్వహకుడు కేవీ భార్గవ్‌కుమార్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ యూత్ కల్చలర్ ఫెస్టివల్ నిర్వహించడానికి టీజీ వెంకటేష్ సహకారం మరువలేనిదన్నారు.

## ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంచాలి

(మొదటి పేజి తరువాయి)

కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక నిల్వలు పెంచేందుకు కొత్త ఇసుక రీచ్‌లను ఎప్పటికప్పుడు గుర్తించి ఇసుకను ప్రజలకు అందుబాటులోకి ఉంచాలన్నారు. వాటికి అవసరమైన పర్యావరణ అనుమతులు త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాష పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం పడక

(మొదటి పేజి తరువాయి)



గ్రామంలో అంతర్గత రోడ్డు పరిస్థితి

ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామంలో పారిశుధ్యం పడకేసి రోడ్లపైన మురుగు నీరు నిలబడి ప్రజలను అవస్థ పాలు చేస్తుంది. గ్రామంలోని అంతర్గత రోడ్లు మురుగు నీటితో దర్శనమిస్తున్నాయి. రాత్రి సమయాల్లో గ్రామంలో దోమలు తాండవం చేస్తున్నా తమ గ్రామం వైపు సంబంధిత అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ కన్నెత్తి చూడకపోవడం ఆందోళన కలిస్తున్నాయని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన పంచాయతీ అధికారులు తమకేమి తెలియనట్లుగా వ్యవహరించడం విడ్డూరంగా ఉందని అన్నారు. పాలించే వారు మారినా తమ బ్రతుకులు మారడం లేదని వాపోయారు. జిల్లా పంచాయతీ అధికారులు ప్రతి జిల్లా సమావేశంలో పారిశుధ్యంపైన దృష్టి సారించాలని మండల, గ్రామ స్థాయి అధికారులకు తెలియజేసినప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం గ్రామాలపై చిన్నచూపు చూడటం తమను కలవరపెడుతుందని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామ సమస్యలను పరిష్కరించాలని వారు మేజర్ న్యూస్ ద్వారా అధికారులను కోరారు.



చిన్న రోశన్న

**చిన్న రోశన్న, గ్రామస్థుడు :** మా గ్రామంలో మురుగు కాలువలు లేవు, రోడ్లపై మురుగునీరు పారుతుంది. వీటిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అధికారులు స్పందించి మా గ్రామ సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం.

**లింగమయ్య, గ్రామస్థుడు :** గ్రామంలోని వీధుల వెంట మురుగునీరు ప్రతినిత్యం పారుతునే ఉంటుంది. పసి పిల్లలు దోమలతో రాత్రి పూట అల్లాడుతున్నారు. రాత్రి సమయంలో గ్రామంలోని వీధుల వెంట ఫాగింగ్ చేసి త్వరితగతిన మురుగును శుభ్రం చేయాలని అధికారులను కోరుతున్నాం.



లింగమయ్య

## చిన్న వంగలి పాలసోసైటీ నామినేషన్లు వాయిదా

(మొదటి పేజి తరువాయి)



ఎన్నికల అధికారి రామకృష్ణారెడ్డికి నామినేషన్ పత్రాలు అందిస్తున్న వైసిపి మద్దతుదారు

ఉదయం 8 గంటలకు నామినేషన్ ప్రక్రియలను మొదలుపెట్టారు. దీంతో అధికార టిడిపి పార్టీ వర్గానికి చెందిన వై కొండారెడ్డి, వై రామకృష్ణారెడ్డి, తమ పత్రాలను అందజేశారు. నామినేషన్ పర్వం పూర్తికాగానే, వైయస్సార్ మద్దతు దారులు కే వెంకట్ రెడ్డి, ఎస్ లక్ష్మిరెడ్డి పత్రాలను అందజేశారు. కొందరు వ్యక్తులు అధికార పార్టీ టిడిపి ఉంటే మీరు ఎలా నామినేషన్ వేస్తారని వాదోపవాదాలకు దిగడం జరిగింది. ఈ వాదోప వాదాలు తీవ్రస్థాయి కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసుకొని తోసి వేయడంతో రెచ్చిపోయిన ఆందోళనకారులు పోలీసులపై తిరగబడి పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి నామినేషన్ పత్రాలను చింపివేయడం జరిగింది. ఇదే నామినేషన్ గత నెల డిసెంబర్ 4న ఆందోళన చేయడంతో అప్పట్లో వాయిదా వేయడం జరిగింది. ఆనాటి నుండి సుమారు నెలపాటు వాయిదా అనంతరం ఈనెల 30వ తేదీన నోటిఫికేషన్ పాల కేంద్రంలో



ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు అందజేస్తున్న టిడిపి మద్దతు దారులు

విజయ డైరీ ఎన్నికల అధికారులు అంటించారు. 85 మంది చిన్న వంగలి పాల ఉత్పత్తి సహకార సంగం కు ఓటర్లు ఉన్నారు. సంఘానికి రెండు డైరెక్టర్లను ఎన్నుకోవాల్సి ఉంది. ఆ డైరెక్టర్ల కోసం నామినేషన్ పాలకేంద్రాన్ని కేంద్రంగా ఏర్పాటు చేయడం జరిగింది. పోలీసులకు ఆందోళనకారులకు మధ్య వాదోపవనాలు పూర్తిస్థాయిలో జరగడంతో నామినేషన్ను వాయిదా వేశామని వారు తెలిపారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఆళ్లగడ్డ రూరల్ సీఐ కంబగిరి రాముడు, కోయిలకుంట్ల సీఐ హనుమంత నాయక్, నంద్యాల వన్ టౌన్ సిఐ సుధాకర్ రెడ్డి, ఆళ్లగడ్డ రూరల్ ఎస్సై హరిప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ శంకర్, పవన్ ప్రత్యేక పోలీసు బలగాలు గ్రామంలో మోహరించాయి. ఎన్నికల్లో టిడిపి నాయకులు మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, గురుశేఖర్‌రెడ్డి, నరేంద్రనాథ్‌రెడ్డి, సంజీవరెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, వైసీపీ తరఫున ఎంపీటీసీ లక్ష్మారెడ్డి, బొగ్గుల రామకృష్ణారెడ్డి, బొగ్గుల వెంకటేశ్వరరెడ్డి, రవికృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.

## విధుల పట్ల సచివాలయ అధికారుల నిర్లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)




హాజరు పట్టిక

గైర్హాజరవడంతో వివిధ పనులపై వచ్చిన ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 8మందిలో కేవలం వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటప్ప, ఎ.ఎన్.ఎం దానమ్మ, మహిళా పోలీసు మౌనిక తప్ప మిగతా అధికారులెవ్వరూ హాజరు కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అప్పుడు కార్యాలయానికి వచ్చిన పలువురు ప్రజలు నిరాశతో వెనుతిరిగి వెళ్లిపోయారు. వీరు కార్యాలయానికి చెందిన మూవ్‌మెంట్ రిజిష్టర్‌లో గానీ హాజరు పట్టికలో గానీ సంతకాలు లేకపోవడాన్ని విలేకరులు గుర్తించారు. ఈ కార్యాలయం స్థానిక ఎంపీడీఓ కార్యాలయానికి కేవలం కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల సచివాలయ సిబ్బంది ఈ రకంగా గౌర్హాజరై ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు సత్వర సేవలు అందించడానికై గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేయగా ప్రభుత్వం ఆశించిన ఫలితాలను వెక్కిరించేటట్లుగా ఈ గ్రామ సచివాలయ సిబ్బంది పనితీరు ఉండటం గమనార్హం. ఈ



| నెం. | ఉద్యోగి పేరు | హోదా | |
|---|---|---|---|
| 1 | జి.హరిప్రసాద్ రెడ్డి | పంచాయతి సెక్రెటరి | 728 |
| 2 | కె.వెంకటప్ప | వెల్ఫేర్ & ఎడ్యుకేషన్ అసిస్టెంట్ | 850 |
| 3 | టి.శివ వెంకటేశ్వర్లు | డిజిటల్ అసిస్టెంట్ | 964 |
| 4 | సి.హెచ్.సింధియ | అగ్రికల్చర్ అసిస్టెంట్ | 789 |
| 5 | యన్.సుబ్రమణ్యం | ఇంజనీరింగ్ అసిస్టెంట్ | 849 |
| 6 | వై.లక్ష్మి ప్రసన్న | విలేజ్ సర్వే అసిస్టెంట్ | 950 |
| 7 | బి.దానమ్మ | ఎ.యన్.యం | 995 |
| 8 | పి.మౌనిక | మహిళా సంరక్షణ కార్యదర్శి | 765 |
| 9 | | | |
| 10 | | | |
| 11 | | | |

సచివాలయ ఉద్యోగుల పేర్ల పట్టిక

విషయంపై స్థానిక ఎంపిడిఒ ఈ.ఒ.ఆర్డీ తదితర అధికారులు సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవడం ద్వార రెగ్యులర్‌గా సచివాలయ సిబ్బంది కార్యాలయానికి హాజరు కావాలని సమయపాలన పాటించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కంపమళ్ళల్లో రెవెన్యూ సదస్సు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** మండలంలోని కంపమళ్ళ గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతుల నుంచి భూ సంబంధించిన సమస్యలను అర్జీల ద్వారా తహసీల్దార్‌కు విన్నవించారు. ఎన్నో ఏళ్ళ నుంచి పరిష్కారం కాని సమస్యలను విచారణ జరిపి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



రెవెన్యూ సదస్సులో అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దార్

# విద్యార్థులు సృజనాత్మకతను పెంచుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

కో ఆర్డినేటర్ ప్రేమంత కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేసే రీతిలో కాకుండా నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారన్నారు. పాఠశాలలో నిర్వహించే వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన, వైజ్ఞానిక సదస్సులాంటి వంటి పోటీ అంశాలలో విద్యార్థులు భాగస్వాములై సృజనాత్మకతను పెంపొందించుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోధించారు. విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న వార్షిక పాఠ్యాంశాలతో పాటు అదనపు కరిక్యులాన్ని పెంపొందించుకుంటే పోటీ పరీక్షల్లో నెగ్గుకొచ్చే సామర్థ్యం కలిగి




మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

ఉంటారన్నారు. విద్యార్థులు ఖాళీ సమయాల్లో మొబైల్ ఫోన్లకు బానిసకాకుండా ఎల్లప్పుడూ మెదడుకు పనిపెడుతూ మేథస్సును సంపత్తిని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతికూల ఆలోచనలను పక్కనపెట్టి అనుకూల దృక్పథాన్ని అలవర్చుకుని తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులఅందరితో క్రమశిక్షనతో మెలగాలన్నారు. చదువుతో పాటు ఆటపాటలు, ఏదో ఒక లైఫ్ స్కిల్ ఖచ్చితంగా కలిగి ఉండాలన్నారు. ఇలాంటి విద్యా వైజ్ఞానిక సదస్సులలో పాల్గొనే భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలకు మంచి పునాదిగాఉంటుందన్నారు. ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు ప్రతి పోటీ అంశంలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపాలన్నారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.




విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు

# అమ్మాయిల విద్యకు సావిత్రిబాయి పూలే కృషి అనిర్వచనీయం



ప్రిన్సిపాల్ ప్రియాంకను సన్మానించిన జనవిజ్ఞాన వేదిక, యుటిఎఫ్ నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌ః** బాలికలు, అమ్మాయిలు చదువుకోవాలనే ఉద్దేశ్యంతో సావిత్రిబాయిపూలే చేసిన కృషి అనిర్వచనీయమని, ఆనాడు ఆమె చేసిన కృషి వల్లే నేడు దేశం మొత్తం బాలికలు, అమ్మాయిలు ధైర్యంగా విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, విద్యావంతురాలుగా వారి ప్రతిభను చాటుకుంటున్నారని జనవిజ్ఞాన వేదిక ప్యాపిలి మండల శాఖ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్‌లతీఫ్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు రమేష్‌నాయుడులు అన్నారు. సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల నందు సావిత్రీబాయిపూలే చిత్రపటానికి నంద్యాల జిల్లా యుటిఎఫ్ సహధ్యక్షురాలు శాంతిప్రియ, కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక, జనవిజ్ఞానవేదిక నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్‌ప్రియాంకను జనవిజ్ఞాన వేదకి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శాంతికుమార్, రాజేంద్ర, ఆస్మాబేగం, కేజిబివి ఉపాధ్యాయినీలు నాగలక్ష్మి, శ్యామలమ్మ, శశి, విజయలక్ష్మి, ప్రసూన, జమలమ్మ, గీత, ఉమ, విజయ, లలిత, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మొక్కలునాటి పచ్చదనం పెంపొందించాలి



తల్లి పేరుతో మొక్కలు నాటడం పోస్టర్ ఆవిష్కరణ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌ః** మొక్కలునాటి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. తల్లి పేరుతో మొక్కను నాటుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అనంతపురం కేంద్రీయ విద్యాలయ విద్యార్థి సుంకర నవని నేడు సచివాలయంలో మంత్రి బి.సిని కలవడం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎపీ అటవీశాఖా మంత్రి పవన్ కళ్యాన్ సూచనల మేరకు తల్లి పేరుతో మొక్కను నాటుదాం మరియు వన మహోత్సవ కార్యక్రమాలను అనంతపురం జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తాను స్వయంగా 45మొక్కలు నాటడం జరిగిందని దాదాపుగా 1000మొక్కలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని నవని మంత్రికి తెలిపారు. అలాగే రోడ్ల నిర్మాణాలు జరిగేటప్పుడు చెట్లను నరికివేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని తెలిపారు.

# సావిత్రిబాయి పూలే జయంతి



సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌ః** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బనగానపల్లె పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే బాలికల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ఆమె అందించిన సేవలను కొనియాడారు. అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలును సత్కరించడం జరిగింది.

# క్రీడా స్ఫూర్తిని చూపాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** క్రీడల్లో క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చూపాలని ఎడిఫై వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ జోసెఫ్ డేవిడ్ అన్నారు. టైక్వాండో పోటీల్లో పాల్గని పతకాలు, సర్టిఫికెట్లు సాధించిన ఎడిఫై విద్యార్థులను శుక్రవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా జోసెఫ్‌డేవిడ్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యూష, అఖిలాండేశ్వరి, గోపాల్, వలి, తైక్వాండో మాస్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి



సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న పాలకుర్తి తిక్కారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి శుక్రవారం విజయవాడలోని సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిశారు. నారా చంద్రబాబునాయుడుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి జిల్లాలోని పలు సమస్యల పరిష్కారానికి ఆయనతో చర్చించారు. రాయలసీమలో ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కరువు నివారణ కోసం ఉపాధి హామీ పనులు ముమ్మరంగా చపట్టి వలసలను నివారించేందుకు తగిన విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో టీడీపీ నాయకులు వై.నాగేశ్వరరావుయాదవ్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సరం 2025 డైరీ, క్యాలెండర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌పాల్ ఆవిష్కరించారు. నగరంలోని డీటీఎఫ్ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ 10వతరగతి వందరోజుల ప్రణాళికను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలన్నారు. పదిలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు కరెకృష్ణ, వెంకటరాముడు, గట్టుతిమ్మప్ప, రత్నంఏసేపు, రోశన్న, ఇమ్మానుయేలు, ఈశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, సోమశేఖర్, రవీంద్ర, మద్దయ్య, వెంకటాచలం, సుబ్బరాయుడు, బందేనవాజ్ హుసేని పాల్గొన్నారు.




డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

# ఉపాధ్యాయుల సంక్షేమాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది



మాట్లాడుతున్న ఇస్మాయిల్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్:** నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇస్మాయిల్, మరియానందం పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 7నెలలు పూర్తయినా ఇంవతరకు ఉద్యోగుల సంక్షేమంపై ఎటువంటి చర్చ చేయకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలుపుతుందన్నారు. ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మస్తానయ్యస్వామి ఉరుసు



దర్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న వైసీపీ నాయకులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జి.ఎర్రగుడి గ్రామంలో శుక్రవారం మస్తానయ్య స్వామి ఉరుసు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జి.ఎర్రగుడి గ్రామానికి చెందిన ప్రజలతోపాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు మస్తానయ్య స్వామిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు. మాజీ సర్పంచులు రామ చంద్రారెడ్డి, బీసీ వెంకటస్వామి, మాజీ వైస్ ఎంపీపీ బీసీ చంద్రశేఖర్‌యాదవ్, ఎమ్మెల్యే తమ్మారెడ్డి మనువడు తుగ్గలి చంద్రశేఖర్‌రెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నగేష్‌యాదవ్, వైసీపీ వాలంటరీ విభాగం జిల్లా అధ్యక్షుడు హనుమంతు, జడ్పీటీసీ పులికొండనాయక్, మాజీ జడ్పీటీసీ నారాయణనాయక్ దర్గాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. జొన్నగిరి ఎస్ఐ జయశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# మానవతా సంస్థ ఆధ్వర్యంతో నేత్రదానం



నేత్రదానం చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని వెంకటరమణకాలనీలో నివాసముంటున్న మత్స్యశాఖ మాజీ రీజినల్ డైరెక్టర్ నాగలింగారెడ్డి శుక్రవారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రోగ్రామ్ కమిటీ చైర్మన్ గోనూరు యుగంధర్‌శెట్టి నేత్రదానం గురించి కుటుంబ సభ్యులకు వివరించారు. దీంతో కుటుంబ సభ్యులు అంగీకరించి రెడ్‌క్రాస్ సంస్థకు తెలపగా వారు వెంటనే వచ్చి రెండు నేత్రాలను తీసుకున్నారు. ఐ డొనేషనల్ అంటే కళ్లను తీస్తారు అనుకున్నారని, కేవలం తెల్లపొరను మాత్రమే తీస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు శోభన్‌బాబు, జిల్లా కన్వీనర్ మనోహర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ తిరుపతిసాయి, కార్యదర్శి నాగెల్ల హరికిషన్, మెంబర్‌షిప్ డెవలప్‌మెంట చైర్మన్ పోలేపల్లి శేషయ్య, జగదీష్, ఆనంద్, రాష్ట్ర ఆవోపా చీఫ్ కన్వీనర్ నాగేశ్వరరావు, ప్రెసిడెంట్ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# గడ్డివామిలు దగ్ధం

## రూ.3లక్షల నష్టం.. రైతులను ఆదుకోవాలని కోరిన గ్రామస్తులు



కాలిపోతున్న వరిగడ్డి వామిలను పరిశీలిస్తున్న విఆర్ఒ,విఆర్ఏలు

**హొళగుంద,మేజర్‌న్యూస్ ః** హొళగుంద మండలం హెబ్బటం గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తంగా 9 వరి గడ్డివామిలు దగ్ధమైయ్యాయి. గ్రామంలోని ఆర్డీటీ కాలని సమీపంలో రైతులు నిల్వ వేసుకున్న వరి గడ్డివామిలకు నిప్పు అంటుకోవడంతో ప్రమాదంలో 9 మంది రైతులకు చెందిన వామిలు దగ్ధమైయ్యాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి చెందిన కూర్మయ్య గారి శేకన్నకు చెందిన 2 గడ్డివామిలు,సూగురు పెద్ద నాగయ్యకు చెందిన 2,మాల క్రిష్టప్పకు చెందిన 2,దాసరి తిక్కయ్యకు చెందిన 2,పింజారి ఉసేన్‌పీరకు చెందిన 1 గడ్డి వామిలు పూర్తీగా కాలిపోయాయి. రూ. 3లక్షల వరకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. గ్రామ విఆర్ఒ లక్ష్మినారాయణరెడ్డి పంచనామ చేశారు. అగ్ని ఆహుతికి వరిగడ్డివామిలు కాలిపోవడంతో పశువులకు పశుగ్రాసం లేకుండా పోయిందని రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం కల్పించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సూర్య

శనివారం | 04 జనవరి 2025

## డిగ్రీ సెకండ్, ఫోర్త్ సెమిస్టర్ ఫలితాలలో

## రావూస్ జయభేరి పరీక్షలు ఏవైనా ఉత్తమ ఫలితాలు రావూస్ సొంతం




**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పరీక్షలు ఏవైనా ఉత్తమ ఫలితాలు రావూస్ సొంతమని రావూస్ డిగ్రీ కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనా రెడ్డి స్పష్టం చేశారు. ఇటీవల రాయలసీమ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ సెకండ్ సెమిస్టర్ హానర్స్ మరియు ఫోర్త్ సెమిస్టర్ ఫలితాలలో పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించారు.ఎమ్మిగనూరు టౌన్ టాపర్లుగా ప్రతిభ చాటారు. డిగ్రీ ఫోర్త్ సెమిస్టర్ లో ఎమ్మెస్సీఎస్ గ్రూపులో కె.దివ్య శ్రావణి 9.60, ఎ.అఖిల 9.41, కె. శ్రేయ 9.12, ఎంపీసీఎస్ గ్రూపులో ఎస్.ఫైరోజా 9.08, టి.దివ్య 9.0, బిజెడ్సి గ్రూపులో అఖిల 8.85, తస్లీమా 8.82, అరుణ 8.22, బికాం గ్రూపులో కె.సహిద 8.22, కె.రాధ 8.12, యు యం.జ్యోతి 7.96, బిఏ గ్రూపులో బి. జ్యోతి 7.60ఈ. పవిత్ర 7.31, చంద్రిక 7.29, బిబిఏ గ్రూపులో బి.మేఘన 7.69 అలాగే సెకండ్ సెమిస్టర్ ఫలితాలలో బిఎస్సీ హానర్స్ స్టాటిస్టిక్స్ గ్రూప్ లో బి. సుకన్య 8.65, జీకే స్వప్న 8.27, బిఎస్సి హానర్స్ కంప్యూటర్స్ గ్రూపులో ఎస్.ఆఫ్రిన్ బాన్ 8.15, జి.కైఫ్ 8.09, కె.రేష్మ 8.03, బిఎస్సి హానర్స్ ఫిజిక్స్ గ్రూప్ లో బి మానస 8.02, బిఎస్సి హానర్స్ మ్యాథమెటిక్స్ గ్రూపులో ఎన్.థైసిన్ 7.89, బిఎస్సి హానర్స్ బోటనీ గ్రూపులో ఐషా సిద్దిక 8.85, నస్రిన్ బేగం 8.57, టి.ఉష 8.49, బిఎస్సి హానర్స్ జువాలజీ గ్రూపులో మధుమతి 8.71, పవనశ్రీ 8.57, ఎస్ సతీష్,8.39 బికాం హానర్స్ గ్రూపులో బి నిహర్షిత 8.43, బి.ఉపేంద్ర 8.08, ఏ. ఫయాజ్ 7.69, బిఏ హానర్స్ పొలిటికల్ సైన్స్ గ్రూపులో ఎస్.ఉమేహానీ 8.05, సి రాజేశ్వరి 7.69, మహమ్మద్ జహీద్ 7.58, బిఏ హానర్స్ తెలుగుగ్రూప్ లో కె.ముంతాజ్ 8.08, టి.దివాకర్ నాయుడు 7.96, యు.లక్ష్మి 7.6, బిఏ హానర్స్ హిస్టరీగ్రూపులో ఎస్.అయిషా 7.50, ఎ.సంపత్ ప్రియ 7.05, పి. కృపావతి 6.81, జీపీఏలతో టౌన్ టాపర్లుగా మరియు గ్రూప్ టాపర్లుగా నిలిచారు. అంతేగాక వివిధ గ్రూపుల వారిగా ఫోర్త్ సెమిస్టర్ ఎంపీసీఎస్ గ్రూప్ లో 68 శాతం, ఎమ్మెస్సీఎస్ గ్రూప్ లో 100 శాతం, బికాం గ్రూపులో 51 శాతం, బిజెడ్సి గ్రూపులో 60 శాతం బిఏ గ్రూపులో 95 శాతం,బిబిఏ 53శాతం.అలాగే సెకండ్ సెమిస్టర్ బిఎస్సి హానర్స్ కోర్సులైన స్టాటిస్టిక్స్ హానర్స్ గ్రూపులో 54శాతం, కంప్యూటర్ సైన్స్ హానర్స్ గ్రూపులో 60శాతం, మాథెమాటిక్స్ హానర్స్ గ్రూపులో 66 శాతం, ఫిజిక్స్ హానర్స్ గ్రూపులో 61 శాతం, బోటనీ హానర్స్ గ్రూపులో 65 శాతం, జువాలజీ హానర్స్ గ్రూపులో 63 శాతం, బికాం హానర్స్ గ్రూపులో 56 శాతం, బిఏ హానర్ కోర్స్ లైన పొలిటికల్ సైన్స్ హానర్స్ గ్రూపులో 52శాతం, హిస్టరీ హానర్స్ గ్రూపులో 54శాతం, తెలుగు హానర్స్ గ్రూపులో 56 శాతం, ఎకనామిక్స్ హానర్స్ గ్రూపులో 45 శాతం, జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ హానర్స్ గ్రూపులో 44శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ సెమిస్టర్, ఫోర్త్ సెమిస్టర్ ఫలితాల్లో ఉత్తమఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి, సిఓఓ సుజనా రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ ఇర్ఫాన్, కళాశాల నోడల్ ఆఫీసర్ శృతిప్రియా, సీనియర్ అధ్యాపకులు వెంకటేష్, గోరంట్ల, రామ కృష్ణ, విజయ్ కుమార్, నూర్ భాషా, విజయరాజ్, పాల్ రాజ్, వీరేష్, మనో వెంకట్, నందిని,అన్నపూర్ణ, సంధ్య,వీరేశ్వరి, రాజేశ్వరి, సంపత్, ధనుంజయ, గోవిందు ప్రత్యేకంగా అభినందించారు.

## సర్పంచ్‌లకు తెలియకుండానే..

# పనులు ఏలా చేపడతారు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టే పనులు సర్పంచ్‌కు తెలియకుండానే ఏలా చేపట్టతారని కోవెలకుంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ, ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామ పంచాయతీలో వార్డు మెంబర్లతో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను కనీసం ప్రోటోకాల్ కూడా పాటించకుండా ఇన్‌చార్జి ఈవో ప్రకాశ్ నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో పనులు చేపట్టడం ఎంత వరకు సమంజసనీయమని వారు ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ పాలక మండలి తీర్మాణం చేసిన రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి సంతమార్కెట్‌కు వెళ్ళే రస్తాలో డ్రైనేజీ, కల్వర్టు నిర్మాణంతో పాటు ఇందిరమ్మ కాలనీ, స్వామినగర్ కాలనీలలో పనులు అభివృద్ధి పనులు చేపట్టాలని తీర్మాణం ఉన్నప్పటికి సర్పంచ్‌కు, వార్డు మెంబర్లకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండానే ఈవో ప్రకాశ్ నాయుడు పనులు చేపట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు. గ్రామాభివృద్ధికి తాము పూర్తిస్థాయిలో సహకరిస్తామని, అధికారి కూడా తమకు సహకరించాలని అన్నారు. కోవెలకుంట్ల అభివృద్ధికి అవసరమైతే మంత్రితో కూడా పాలక మండలి చర్చిస్తుందని అన్నారు. వ్యక్తిగత నిర్ణయాలతో గ్రామంలో అభివృద్ధి పనులు అడ్డుకోవడం తగదని అన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తమ సహకారం అధికారులకు ఉంటుందని సర్పంచ్, ఉపసర్పంచ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ మెట్ల సరళ

## కర్నూల్ రేంజ్ డి.ఐ.జికు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైకుంఠం దంపతులు..



డి ఐ జి కోయ ప్రవీణ్ తో వైకుంఠం దంపతులు,

**ఆలూరు,మేజర్ న్యూస్ :** కర్నూల్ రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ కు టీడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివ ప్రసాద్, జ్యోతి దంపతులు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు లో లా అండ్ ఆర్డర్ పై చర్చించినట్లు తెలిపారు.ఆలూరు నియోజకవర్గంలో అసాంఘిక కార్యక్రమాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## మహానంది దేవస్థానంలో చోరీ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్య క్షేత్రంలో దైవదర్శనంకు వచ్చిన అయ్యప్ప భక్తుడి సొమ్ము చోరీకి గురైనట్లు భక్తుడు వాపోయారు. వివరాల్లోకి వెళ్తే.. శుక్రవారం హైదరాబాద్ పట్టణంలోని మహేశ్వరం మండలానికి చెందిన అంకరాజు అనే భక్తుడు కోనేటిలో స్నానాలు ఆచరించేందుకు తన బ్యాగ్‌ను గట్టుపై ఉంచి స్నానం ఆచరిస్తుండగా చోరీ జరిగిందని తెలిపారు. అందులో రూ.5 వేల నగదుతో పాటు సెల్ ఫోన్ దొంగలించబడిందని భక్తుడు తెలిపారు. దేవాలయ అదికారులు సమాచారం అందించడంతో సీసీ పుటేజీని పరిశీలించడం జరిగిందని అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు.

## నేటి నుండి మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖమంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేది వర్చువల్‌గా ప్యాపిలి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కె.సుబ్రహ్మణ్యం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.సుబ్రహ్మణ్యం

## సీఐ క్షమాపణలు చెప్పాలి

## తెలుగుదేశం నాయకుల డిమాండ్



డిఎస్పి కి వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు



డీఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల టీడీపీ కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి పై దురుసుగా ప్రవర్తించిన ఆళ్లగడ్డ రూరల్ సీఐ కంబగిరి రాముదుని వెంటనే సస్పెండ్ చేయాలని తెలుగుదేశం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం చాగలమర్రి మండలంలోని చిన్న వంగలి గ్రామంలో జరిగిన పాలసొసైటీ ఎన్నికల్లో లాయర్ నరసింహారెడ్డి పై ఆళ్లగడ్డ రూరల్ సీఐ కంబగిరి రాముడు దురుసుగా ప్రవర్తించినందుకు నిరసనగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నుండి డీఎస్పీ ఆఫీస్ వరకు ర్యాలీగా నాయకులు కార్యకర్తలు చేరుకున్నారు. డీఎస్పీ ఆఫీస్ ఎదురుగా ధర్నకు కూర్చొని వైసీపీ నాయకులకు సీఐ కమిటీ రాముడు వత్తాసు పలుకుతున్నాడని ఆరోపిస్తూ సీఐ డౌన్ డౌన్ అంటూ ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. సీఐ వచ్చి క్షమాపణ చెప్పేంతవరకు ధర్నా కొనసాగిస్తామని వారు పట్టుబట్టారు. అనంతరం డిఎస్పి రవికుమార్‌కు వినతి పత్రం సమర్పించారు.

## స్పందనకు స్పందంచిన అధికారులు

## ఇంటింటి సర్వే చేసిన అధికారులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని సచివాలయం 1,2,3 పరిధిలో 2019-2024 వరకు వైయస్ఆర్ గృహాలు మంజూరు అయిన వాటికి బిల్లుల చెల్లింపుల్లో భారిస్థాయిలో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ 2024 డిసెంబర్ 15వ తేదిన పట్టణానికి చెందిన వ్యక్తి స్పందనలో ఆర్‌టిఐ సమాచార హక్కు చట్టం కింద ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం సచివాలయం 1,2,3 పరిధిలోని వైయస్ఆర్ గృహాలను జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన అధికారులను నియమించడంతో పిడి చిరంజీవి హౌస్ టు హౌస్ విచారణలో పాల్గొని లబ్దిదారులను విచారించడం జరిగింది.



లబ్దిదారుల వివరాలను సేకరిస్తున్న పిడి చిరంజీవి

## బి.సి ఇందిరమ్మకు నూతన సంవత్సర

## శుభాకాంక్షలు తెలిపిన గ్రామ పంచాయితీ సిబ్బంది

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** నూతన సంవత్సరం సందర్భంగా పూలదండలు, బొకేలు, కేకులకు బదులుగా పేద విద్యా ర్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు తదితర విద్యా సామాగ్రిని తీసుకురావాలని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి దంప తులు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నాడు స్థానిక తెలుగుదేశం కార్యాలయం లో గ్రామ పంచాయితీ సిబ్బంది బి.సి ఇందిరమ్మకు నోట్ పుస్తకాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పుతున్న దృశ్యం

## సంచార రైతుబజారును

## సద్వినియోగం చేసుకోవాలి: జేసీ బి.నవ్య

**కర్నూలు, మేజర్ న్యూస్‌ప్రతినిధి :** సం చార రైతు బజారులను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.నవ్య అన్నారు. శుక్రవారం నగరంలోని సీక్యాంపు రైతు బజారులో సంచార రైతు బజార్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు బజార్ ధరలకే ఇంటి వద్దనే సంచాంరరైతు బజార్ ద్వారా నాణ్యమైన కూరగాయలు, పండ్లు వినియోగదారులకు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఏడీ, సిబ్బంది పాల్గొన్నారు.




సంచార రైతు బజారును ప్రారంభిస్తున్న దృశ్యం

## నూతన దేవాలయం ప్రారంభం

– అమ్మవారిని దర్శించుకున్న నాయకులు



**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో శ్రీసుంకలమ్మదేవి అమ్మవారి దేవాలయం శుక్రవారం ప్రారంభించారు. శ్యామ్సుందర్‌రాజ్‌దొర కుమారుడు సుందర్‌రాజ్‌దొర సహకారంతో నూతన దేవాలయంను పున:జీవనం, అమ్మవారి విగ్రహంను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా దేవాలయంలో మూడురోజులపాటు పూజ కార్యక్రమాలను చేపట్టారు. అయితే శుక్రవారం వేదపండితుల ఆధ్వర్యంలో నూతన దేవాలయంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వైకాపా నాయకులు మురళీరెడ్డి, ఎంపిపి లవకుశీరన్న, మాంతేష్‌స్వామి, బుల్లి నరసింహులు, కోల్‌మాన్‌పేట సర్పంచ్ జయరాం, మల్లికార్జునగౌడు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

**ఘనంగా మురళీరెడ్డి జన్మదినవేడుకలు:** మండల కేంద్రమైన కోసిగిలో మురళీరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన దేవాలయం ప్రారంభం అనంతరం మురళీరెడ్డి జన్మదినవేడుకలను దేవాలయం దగ్గర, శ్రీరేణుకయల్లమ్మ దేవాలయం దగ్గర కేక్‌కట్‌చేసి అభిమానులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశులు, ఉప్పరికృష్ణ, లోకరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులకు, యాజమాన్య కమిటీ సభ్యులకు శిక్షణా కార్యక్రమం



**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** కొలిమిగుండ్ల మండల పరిషత్ నందు విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులకు మరియు పాఠశాల యాజమాన్య కమిటీకి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు అబ్దుల్ కలాం, రాజయ్యలు పాల్గొనడం జరిగింది. అలాగే ఆర్పి రిసోర్స్ పర్సన్స్‌గా విశ్వేశ్వర ప్రసాద్ మరియు లక్ష్మన్ కమిటీల యొక్క బాధ్యతలు అలాగే ప్రధానోపాధ్యాయుల బాధ్యతలు వివరించడం జరిగింది. సమావేశంలో అవసరమైన సామాగ్రిని ఏర్పాట్లను ముందే తెలుసుకోవాలని పిల్లల ప్రగతి పాఠశాల కమిటీతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడానికి కమిటీతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడానికి కమిటీలు ముందు ఉంటాయని చెప్పడం జరిగింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడిభోజన పథకం చూడడం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిని ఇచ్చిన పథకంలో విద్యార్థులకు అందించే సౌకర్యాలైన పాఠ్య పుస్తకాలు మొదలుకొని ఏక రూప దుస్తులు సకాలంలో సక్రమంగా ఉండేలా చూడటం పాఠశాల వార్షికోత్సవం ఖర్చులు లెక్కలు తయారు చేసుకోవడం సభ్యులు తల్లిదండ్రుల సమావేశంలో హాజరైనట్లు చూడడం మొదలగునవి కమిటీ సభ్యుల యొక్క విధులు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్.ఎం.సి ఛైర్మెన్‌పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్** :నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు రత్నరామీరెడ్డి, నోడల్ అధికారి ఇంతియాజ్ అహమ్మద్, సుష్మారాజ్, మాధవ రెడ్డిలు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే వనతికు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి మహాత్మ జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రాయి పూలే అన్నారు. ఆమె మహిళల అభ్యున్నతికి వారిలో చైతన్యం కలిగించడానికి ఎంతగానో పాటుపడ్డారన్నారు. భారత సమాజంలో చారిత్రాత్మక మార్పునకు సావిత్రిబాయి పూలే పునాది వేశారన్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. కళాశాల ఉపాధ్యాయురాలు రత్నారామిరెడ్డి మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అన్నారు. మొక్కవోని దీక్షవల్ల అప్పటి సమాజంలో హీనస్థితిలో ఉన్న స్త్రీల జీవితాలకు అండ దొరికిందన్నారు.

# కూటమి ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు

అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమస్యలు పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి




**కల్లూరు మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు అని అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు శుక్రవారం కల్లూరు మండల సర్వ సభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బోయ శారద అధ్యక్షతన ఎంపీడీవో జి నాగ శేషాచల రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. అధికారులు గ్రామాలలో నిర్వహించే సదస్సుల సమాచారాన్ని సర్పంచులకు ఎంపీటీసీ సభ్యులకు అందించడం లేదని దీనివల్ల ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన లేకుండా పోయిందని పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తెచ్చారు సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల వద్దకు ప్రజలను తీసుకెళ్లితే స్పందించడం లేదని వాపోయారు అధికారులకు ప్రజాప్రతినిధుల మధ్య సంబంధం కొరవడిందని స్పష్టం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని అన్నారు ప్రజలందరి సహకారంతో అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. గోకులపాడు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో సోషల్ టీచర్ లేకపోవడంతో 10వ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాలలో వెనకబడతారని తమ దృష్టికి ఎంఈఓ తీసుకుని వస్తే వెంటనే లక్ష్మీపురం జడ్పీహెచ్ఎస్ లో సరప్లస్ గా ఉన్న ఒక ఉపాధ్యాయుని గుర్తించి డిప్యూటేషన్ పై గోకులపాడు పాఠశాలకు బదిలీ చేయించి విద్యార్థులకు విద్యాబోధన కుంటూ పడకుండా చూసామని తెలిపారు ఇలా ప్రతి అంశంలో అధికారులు ప్రజా ప్రతినిధుల సహకారంతో సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు కార్యక్రమంలో తాసిల్దార్ కే ఆంజనేయులు మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి ఎంపీటీసీలు కె మేకల శేషన్న కే మునుస్వామి నక్క సోమన్న కే నాగేశ్వరరావు సర్పంచులు బి మద్దిలేటి బి రవి బి ఘనమద్దిలేటి భూపాల్ రెడ్డి సహారా బి లక్ష్మన్న జి రాముడు మండల స్థాయి అధికారులు ఎంఈఓ వనజ కుమారి ఈ ఓ ఆర్ డి నగేష్ వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి ఏపీవో మద్దేశ్వరమ్మ ఏపిఎం పుష్ప పశుసంవర్ధక శాఖ వైద్యులు పీహెచ్సీ వైద్యులు ఐసిడిఎస్ సూపర్వైజర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధి పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడండి



ఉపాధి లక్ష్యాల ప్రగతిపై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వేతనదారులకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఏపిడి, ఏపీఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈసమావేశంలో డ్వామా పీడీ జనార్ధన్‌రావు, పశుసంవర్ధక శాఖ అధికారి గోవిందనాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ కింద వేతనదారులకు పనులు కల్పించడంలో ఏపీడీ, ఏపీఓలు నిర్లక్ష్యం చేస్తున్నారని పనితీరు మెరుగుపరుచుకుని నిర్దేశించిన పనుల్లో లక్ష్యాన్ని సాధించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. లేబర్ బడ్జెట్ కింద వేతనదారులకు వంద రోజులు పనిదినాలు కల్పించడంలో పూర్తిగా వెనుకబడి ఉన్నారన్నారు. జిల్లాలో 2.3లక్షల మంది వేతనదారులు ఉంటే కేవలం 3వేల మందికి మాత్రమే వంద రోజులు పని దినాలు కల్పించడం నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. జిల్లాలో 6.72లక్షల హౌసింగ్ మ్యాన్‌డేట్ ఉన్నప్పటికి పనులు కల్పించలేకపోయారని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధ్వాన్నరీతిలో ప్రగతి చూపిన అధికారుల ఫైళ్ళను సర్క్యులేట్ చేయాలని డ్వామా పీడీని కలెక్టర్ ఆదేశించారు. లేబర్ బడ్జెట్, సరాసరి దినసరి వేతన కూలీ, గోకులం షెడ్లు తదితర అంశాలలో దిగువ స్థానంలో ప్రగతి ఉండడంపై సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రశ్నిస్తూ నిర్దేశించిన పనులన్నింటినీ మార్చి 31లోగా పూర్తిస్థాయిలో చేపట్టి పూర్తి చేయాలన్నారు.

## గ్రేడ్-2 వీఆర్వోల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లాలోని గ్రేడ్-2 వీఆర్వోల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సి.నాగేంద్ర కోరారు. ఈ మేరకు శుక్రవారం జేసీ బి.నవ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేడ్-2 వీఆర్వోలలో చాలామందికి వివిధ కారణాలు చూపుతూ వారిని ప్రభుత్వం రెగ్యులర్ చేయలేదన్నారు. కావునా ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేయలేదన్నారు. ఇందుకు జేసీ స్పందిస్తూ గ్రేడ్-2 వీఆర్వోల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## కలెక్టర్ ఆదేశాలనుసారం ప్రింటర్ ప్రారంభం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బూరుగల గ్రామ సచివాలయానికి నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశాల మేరకు డిఎల్‌డిఓల పర్యవేక్షణలో శుక్రవారం రూ.22వేలు విలువగల ప్రింటర్, ఇంటర్నెట్‌ను ఎంపిటిసి శివకుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జిల్లా కలెక్టర్ రాజకుమారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



ప్రింటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపిటిసి శివకుమారి

సూర్య

శనివారం | 04 జనవరి 2025

## ధ్యానం,జ్ఞానం మనిషి జీవన విధానంలో మార్పు తెస్తుంది

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:**

ధ్యానం ద్వారా జ్ఞానం పొంది జీవితాని సుఖమయం చేసుకోవాలని 109సంవత్సరాల వయసు కలిగిన రుద్రప్రయాగ పీఠాధిపతి సంత్ సదానందగిరి మహారాజు అన్నారు. ఆదివారం రాత్రి నగరలలోని రాఘవేంద్రనగర్‌లోని పిరమిడ్ ధ్యానకేంద్రంలో పౌర్ణమి ధ్యానం ఆత్మజ్ఞానం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఇంతకాలం జీవించడానికి ధ్యానమే ముఖ్య కారణమన్నారు. గురువుల ద్వారా పొందిన ధ్యానాన్ని, జ్ఞానాన్ని ప్రజలకు పరిచయం చేస్తూ తిరుగుతున్నట్లు తెలిపారు.పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ ధ్యానం బ్రహ్మర్షి పత్రీజీ ద్వారా కర్నూలుకు పరిచయమైందన్నారు. ప్రతి ఒక్కరూ ధ్యానం చేసి జ్ఞానం పొందాలన్నారు.

## వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా కార్యదర్శిగా హోర్దగేరి శ్రీనివాసులు నియామకం..



హోర్దగేరి శ్రీనివాసుల

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శిగా హాలహర్వి మండలం హోర్దగేరి గ్రామానికి చెందిన హోర్దగేరి శ్రీనివాసులును రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ నియమించునట్లు తెలిసిింది. జిల్లాలోని చింతకుంట సొసైటీ అధ్యక్షులుగా పనిచేసిన శ్రీనివాసులుపార్టీకి చేసిన సేవలను గుర్తించి జగనన్న ఈ పదవి కట్టబెట్టినట్లు తెలిసింది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీలో కార్యకర్తలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ గురువారం రాత్రి పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.ఈ సందర్భంగా హోర్దగేరి శ్రీనివాసులు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యత ను, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజలకు మరింత సేవలు చేయడానికి బాధ్యతగా పని చేస్తానన్నారు. తనపై విశ్వాసంతో తనకు ఈ అవకాశం కల్పించిన తమ వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు,ఎస్వీ మోహన్ రెడ్డి,ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి లకు వారు రుణపడి ఉంటానని అన్నారు.అలాగే ఆలూరు నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా పార్టీ కార్యకర్తలకు వెన్నంటి ఉంది పరిస్కారం చేస్తానని అన్నారు.

## సావిత్రిబాయి పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాలి

**– ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు**



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** సావిత్రిబాయి పూలే సేవలు చాలా గొప్పవని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రబాయి 194వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యా యురాలుగా కళ్యాణి ఎన్నో అవార్డులను అందుకోవడం గర్వకారణమన్నారు. విద్యార్థులు శ్రద్ద తో, క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఏదగాలన్నారు. అనంతరం జెఎం పాఠశా లలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను ఎమ్మెల్యే, ఉపాధ్యా యురాలు కళ్యాణిలు అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులను, ఉపాధ్యాయురాలిని శాలువ తో కప్పి సన్మానించారు.టీడీపీ సీనియర్ నాయకులు సాంబశివారెడ్డి, టీడీపీ నాయకులు రామానాయుడు, సోమ్లా నాయక్, బి.టి గోవిందు, ఎంఈఓలు రమేష్, తిమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఐసీఎంఆర్‌కు ఐదు ప్రాజెక్టులు



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** వైద్య వ్యవస్థలో ఆధునాతన మార్పులు, అభివృద్ధి కోసం ఢిల్లీలోని భారతీయ వైద్య పరిశోధన సంస దేశవ్యాప్తగా ఉన్న మెడికల్ కళాశాలల్లోని వైద్య విద్యార్థుల నుంచి పరిశోధన ప్రతిపాదనలు స్వీకరించారు. ఈ ప్రతిపాదనల్లో కర్నూలు మెడికల్ కళాశాలలోని ఫార్మకాలజీకి చెందిన ఐదుగురు విద్యార్థుల పరిశోధనలకు ఐసీఎంఆర్ అనుమతి లభించింది. ఈ మేరకు శుక్రవారం కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ, ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజేష్ విద్యార్థులను అభినందించారు. పరిశోధన ప్రాజెక్టులకు కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థులు సాహితి, సుమేధ, శివసోకిత్, మొహ్మద్‌అఖిత్, జ్యోత్స్న ఎంపికయ్యారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**పాములపాడు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోనివెలుగు కార్యాలయంలో ధనలక్ష్మి మండల సమాఖ్య ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళ సంఘ సంస్కరిని సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఉమామహే శ్వరి ఎమ్మార్పీ ఎస్ నాయకులు స్వాములు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఏపిఎం ఉమామహేశ్వరి మాట్లాడుతూ మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వం కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే అన్నారు.పూలె దంపతుల సేవలను త్యాగా లను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని అన్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమని అన్నారు. సావిత్రి బాయి పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. టిడిపి తెలుగు యువత మండల నాయకులు మధు కృష్ణ సిఐటియు మండల కార్యదర్శి మేకల రాజు సీసీలు సౌభాగ్య నాగన్న గ్రామ ఐక్య సంఘం మహిళలు పాల్గొన్నారు.

## బాలికల భద్రతకు ఎల్లవేళలా తోడుంటాం

గురుకుల బాలికల కళాశాల విద్యార్థులతో సీఐ



విద్యార్థినీలతో మాట్లాడుతున్న సీఐ, ఎస్ఐలు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** బాలికలు, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని రూరల్ సీఐ మధుసూదన్ రావు, ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు మండలం బనవాసి వద్ద ఉన్న గురుకుల బాలికల కళాశాలలో విద్యార్థినులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ సాధనలో స్కిల్స్ పెంచుకోవాలని సూచించారు. ఒకరికొకరు తోడుగా ఉండాలని, ఒకరి కష్టాలుమరొకరు పంచుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే పెద్దలకు, స్నేహితులకు, పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఏదైనా కష్టపడి సాధించాలని, ఎట్టి పరిస్థితుల్లో మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఎంత పెద్ద సమస్య అయినా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఎంతోమంది బాలికలు, మహిళలు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. సోషల్ మీడియాలో మంచిని స్వీకరించి చెడును వదిలివేయాలని చెప్పారు. ఎవరైనా ఎలాంటి వేధింపులకు గురైతే వెంటనే షీటీమ్ పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వాళ్ల పేర్లు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి కొరకు యాజమాన్య కమిటీలు చొరవ చూపాలి



మాట్లాడుతున్న రీసోర్స్ పర్సన్స్, ఎం.ఈ.ఒ మనోహర్ రెడ్డి

**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** పాఠశాలల అభివృద్ధి కొరకు పాఠశాల యాజమాన్య కమిటీ చొరవ చూపాలని రీసోర్స్ పర్సన్స్ కిశోర్, తాహిర్, సుధాకర్, గురవయ్యలు అన్నారు. శుక్రవారం మండలంలోని దొర్నిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మరియు పాఠశాల యాజమాన్య కమిటీకి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారిని కె. మనోహర్ రెడ్డి, రామచంద్రయ్యలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీసోర్స్ పర్సన్స్ కిశోర్, తాహిర్ మాట్లాడుతూ కమిటీల యొక్క బాధ్యతలు అలాగే ప్రధానోపాధ్యాయుల బాధ్యతల గురించి సమావేశంలో సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సమావేశాల నిర్వహణ రిజిష్టర్లు కమిటీ యొక్క అజెండాలు అంశాలు తీర్మాణాలు ప్రతి నెల నిర్వహించే సమావేశం నందు కమిటీ వారు పాల్గొని గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అమలయ్యాయో లేదో చూసుకోవాలని అలాగే 100శాతం బడివయస్సు పిల్లల నమోదు మరియు అభ్యాసన ఫలితాలు సాధనలో ప్రగతి కల్పించేలా పాఠశాల యాజమాన్య కమిటీలు చూసుకోవాలని పాఠశాలలకు సమాజ వారధిగా ఉండాలని యాజమాన్య కమిటీ సభ్యులు దాతల సహకారంతో మరియు పాఠశాలకు సమకూర్చబడిన నినధులను వివరాలను సరిచూసుకొని వాటిని ప్రధానోపాధ్యాయునితో సక్రమంగా నిర్వహించేలా చూసుకోవాలని విద్యాహక్కు చట్టం గురించి మరియు కమిటీ సభ్యులు చురుగ్గా పాల్గొనాలని ప్రధానోపాధ్యాయులు మన ఊరు మనబడి అనుకొని పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులు మనోహర్ రెడ్డి, రామచంద్రయ్యలు మాట్లాడుతూ పిల్లల ప్రగతి పాఠశాల అభివృద్ధికి కావలసిన పనులను పాఠశాల కమిటీతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడానికి కమిటీలు ముందుండాలని వారన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ విద్యార్థినీ విద్యార్థులకు అందించే సౌకర్యాలైన పాఠ్య పుస్తకాలు మొదలుకొని ఏకరూప దుస్తులు సకాలంలో సక్రమంగా అందేలా చూడటం పాఠశాల వార్షికోత్సవ ఖర్చులు లెక్కలు తయారు చేసుకోవడం సభ్యులు తల్లిదండ్రుల సమావేశంలో హాజరైనట్లు చూడటం మొదలగునవి కమిటీ యొక్క సభ్యుల విధులను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు 1 కె. మనోహర్ రెడ్డి, 2 రామచంద్రయ్య, రీసోర్స్ పర్సన్స్ కిశోర్, తాహిర్, సుధాకర్, గురువయ్య, నరసింహ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో భారతీయ సంఘ సంస్కర్త,తొలి మహిళా ఉపాధ్యాయురాలు, రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి.అమీర్ భాష ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ శోభా వివేకవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ కార్యక్రమ భవనములో ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాలుళర్పించారు. అనంతరం ఎంఈఓ శోభా వివేకవతి మాట్లాడుతూ సావిత్రి భాయి చేసిన సేవలు కొనియాడారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు

**ఓర్వకల్లుమేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఎంఈఓ ఓంకార్ యాదవ్, మహిళ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు అనిషాపాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి, ఆర్ వి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, బాలకృష్ణ నాయక్, ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1831 జనవరి 3న మహారాష్ట్ర సతార జిల్లా నయాగావ్ లో జన్మించారని.ఆమెది బాల్య వివాహం కావడంతో ఆనాటి సమాజంలో స్త్రీల సమగ్ర అభివృద్ధి కోసం అన్ని వర్గాల మహిళల విముక్తి కోసం ఉద్యమాలు ఒకవైపు జరుగుతున్న సామాజిక ఆర్థిక దాడి స్త్రీ అస్తిత్వాన్ని నాశనం చేసే కుట్ర మరోవైపు ప్రజల స్థితిగతులు సాంఘిక దురాచారాలు బాల్యవివాహాల్లో సతీసహగమనం వంటివి ఆమెను కదిలించాయని మహిళలకు వేగుచుక్క భారత తొలి ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే అని అన్నారు. తన దగ్గర చదువుకున్న బాలికలు విశాల భారత దేశంలో స్వాతంత్రం కోసం మతతత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారని పాఠశాల విద్యారంగానికి స్పూర్తి ప్రదాత అని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మధు ప్రసాద్ రామ్ తిరుమలేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మాన్యం భూములకు కౌలు చెల్లిస్తే రశీదు ఇవ్వరా..?




**క్రిష్ణగిరి,మేజర్ న్యూస్ :** దేవాలయ భూములను సాగు చేస్తున్న రైతులు కౌలు చెల్లిస్తున్న తగిన రశీదు ను ఇవ్వడం లేదని దేవాలయ భూముల శాఖ ఈఓ వై.గురురెడ్డిని ప్రజలు పశ్నించారు.మండల పరిధిలోని ఎస్.హెచ్.ఎర్రగుడి గ్రామంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి ఏ.నూకరాజు తహశీల్దార్ డి.చంద్రశేఖర్‌లు రెవెన్యూ సదస్సులను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆగ్రామస్తులు దేవాలయాల భూముల ఈఓను నిలదీశారు.వెంటనే ఆయన స్పందిస్తూ దేవాలయ భూములను సాగు చేస్తున్న రైతులకు వెంటనే రశీదు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ఈఓ వై.గురురెడ్డి చేప్పారు.అలాగే వక్ఫ్‌బోర్డు అధికారులు రెవెన్యూ సదస్సులకు రాకపోవడంతో ఎవరితో మొరపెట్టుకోవాలన్నది అర్థం కావడం లేదని ఆ గ్రామస్తులు వాపోయారు.అనంతరం మండల ప్రత్యేక అధికారి తహశీల్దార్లు మాట్లాడుతూ పట్టదారు పాసు పుస్తకాలను పొందడం వలన కలుగు ప్రయోజనాలను విషదీకరించారు.మొత్తం 15 మంది అర్జీలు దాఖలు చేసుకున్నారని గ్రామ విఆర్ఓ అయ్యన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్టు బీట్ కానిస్టేబుల్ రామచంద్రుడు,గ్రామ సర్పంచ్ గిరిబాబు,నాయకులు సుభాన్,సజ్జనార్ అహ్మద్ ఇంకా పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవం

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని శ్రీసత్యసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సావిత్రీబాయిపూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం కరస్పాండెంట్ జివి.రమణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జివి.రమణ, హెచ్‌ఎం గఫూర్‌లు మాట్లాడుతూ మహిళా విద్యకు తొలి వెలుతురు సావిత్రీ బాయిపూలే అని, భారతీయ విద్యా ఉద్యమం తలపెట్టిన తొలి వీరనారి మనదేశంలో మొట్టమొదటిసారి పాఠశాలను స్థాపించిన భారతీయ శిరోమణి అన్నారు. తన భర్త జ్యోతిరావుపూలే దగ్గర ఓనమాలు దిద్ది ఉన్నత విద్యను అభ్యసించి భర్త అడుగుజాడల్లో నడుస్తూ, చదువు నేర్పేందుకు కంకణం కట్టుకున్న తొలి ఉపాధ్యాయినీ సావిత్రీబాయిపూలే అన్నారు. ఆమె వేసిన బాటలే నేడు దేశంలో అమ్మాయిలు, బాలికలు, మహిళలు విద్యలో ప్రతిభను చాటుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రభాకర్‌రాజు, డైరెక్టర్ తిప్పారెడ్డి, ఉపాధ్యాయులు మహబూబ్‌భాషా, రఘు, నూర్‌భాషా, సుబ్బన్న, మద్దిలేటి, సాయి, పిఈటి పరశురాం, ఉపాధ్యాయినీలు నఫీజ, రేవతి, రాజ్యలక్ష్మి, లక్ష్మి, జయలక్ష్మి, శివలక్ష్మి, రేష్మా, షాహిన్, ఏ.సుజాత, భార్గవి, వి.సుజాత, ఐ.సుజాత, సునీతలు పాల్గొన్నారు.




సావిత్రీబాయిపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కరస్పాండెంట్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు




**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో బుధవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే, సావిత్రి బాయి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్, దండుఖాజా మాట్లాడుతూ పేదలకు విద్యను అందించడంలో ఆమెచేసిన సేవలను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. స్త్రీ విద్యావ్యాప్తికి ఎంతో కృషి చేసిందన్నారు. 18 ఏళ్ల వయస్సులోనే విద్యావ్యాప్తికి ఉద్యమం చేపట్టిన దీరురాలని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కులమతాలకు అతీతంగా సమాజానికి సేవలు చేశారని కొనియాడారు.విద్యతోనే సమాజంలో మార్పులు వస్తుందని నమ్మిన వ్యక్తులని వారన్నారు. ప్రతి ఒక్కరికి వీరు ఆదర్శవంతులని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కాటికాపరుల సంఘం నాయకుడు మల్లికార్జున, గం మారేష్, రంగన్న, నరసింహులు, తిమ్మప్ప, సూరి, మస్తాన్, నాగేష్, ఈరన్న, ఉరుకుందు, వీరేష్ ఆదాం,రాజు,యశోద,సుశీలమ్మ,నరసింహగౌగ్ పాల్గొన్నారు.

**మోడల్‌స్కూల్‌లో పూలే జయంతి వేడుకలు:** మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టు సమీపంలో ఉన్న మోడల్స్కూల్ నందు చిన్నమరివీడు గ్రామ ఉన్నత పాఠశాల యందు సావిత్రిబాయి పూలూ 194 వ జయంతి వేడుకలను పాఠశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్లోని పూలే విగ్రహాలకు పూల వేసి నివాళి ఆర్పించారు. ఆమె దేశంకు మహిళల విద్యకు పాటుపడిన తీరును తెలిపారు. ప్రిన్సిపల్ షహానా పర్విన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో ఎస్‌ఎంసి కమిటీలదే కీలక పాత్ర

**గడివేముల,మేజర్ న్యూస్ :** గడివేములలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌ఎంసి సభ్యులకు మరియు ప్రధానోపాధ్యాయులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో, ఎంఈఓ మేరీ సునీత మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధిలో ఎస్ఎంసి కమిటీలదే కీలకపాత్ర అని, ఎస్ఎంసి కమిటీలు పాఠశాల అభివృద్ధికి చేదోడు వాదోడుగా ఉంటూ ఉపాధ్యాయులతో సహకరించాలని, ప్రతినెల పాఠశాలలో ఎస్ఎంసి కమిటీ సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల ప్రగతి పై మరియు పాఠశాల అభివృద్ధిపై చర్చించాలని, పాఠశాలలో కానీ, విద్యార్థులకు కానీ ఏవైనా సమస్యలు ఉంటే, వీలైన వాటికి ఎస్ఎంసి కమిటీ స్థాయిలో పరిష్కరించాలని, వీలుకాని వాటిని అధికారుల దృష్టికి తేవాలని, ఎస్ఎంసి కమిటీలు పాఠశాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటును అందించాలని, ఈ శిక్షణ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో జరిగే సమావేశంలో చర్చించాలని ఎంఈఓ మేరీ సునీత తెలిపారు. ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఎస్ఎంసిసభ్యులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గతంలో జరిగిన భూ సర్వేలలోని పొరపాట్లను సరిచేసేందుకు అలాగే రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తహసీల్దార్ కుమారస్వామి, అన్నారు. శుక్రవారం మండల మండల పరిధిలోని లింగందిన్నె గ్రామంలో భూసర్వే గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో ఈ సభకు రైతులు, ప్రజలు పెద్దసం ఖ్యలో హాజరయ్యారు. గ్రామ రైతులు తమ భూములలో గతంలోసర్వేలుసక్రమంగా నిర్వహించలేదు. మాకు రావాల్సి ఉన్న భూమి ఇక తక్కువగా ఉంది అంటు కొందరు హద్దులు సక్రమంగాచూపలేదని మరి కొందరు ఇలా పలు రకాల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నేడు కెవి సుబ్బారెడ్డి లో జాబ్ మేళా

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని కెవి సుబ్బారెడ్డి కళాశాలలో నేడు అనగా శనివారం నిరుద్యోగులకు జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఐటీ, బ్యాంకింగ్,బిపిఓ మరియు ఎడుటెక్ కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఆఫ్ క్యాంపస్ సెలక్షన్లు నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని పోస్ట్ గ్రాడ్యుయేట్స్, ఎంబీఏ, ఎంసీఏ, ఎమ్మెస్సీ అలాగే బిటెక్, బీఎస్సీ, బి బి ఏ, బి సి ఎ, బి ఈ అర్హత కలిగిన నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరు కావాలని నిర్వాహకులు తెలిపారు. డిగ్రీ ఫ్రెషర్స్ కు అవకాశం కల్పిస్తామని వారు పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన వారికి రూ. 2 లక్షల నుండి రూ. 9 లక్షల వరకు వేతనం పొందవచ్చన్నారు. అలాగే ఫైనల్ ఇయర్ మరియు ఫ్రెషర్స్ కు ఇంటర్నిప్ ద్వారా నెలకు 25 వేల రూపాయలు మరియు అదనపు అలవెన్స్ లు అందజేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అభివృద్ధి పనులను తనిఖీ చేసిన డీఎల్పిఓ

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలోని కొండాపురం గ్రామంలో డివిల్పిఓ లక్ష్మీదేవి అభివృద్ది పనులపై తనిఖీలు చేపట్టారు. గ్రామ సర్పంచ్ రత్నమ్మ గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారు అనే ఆరోపణలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో గ్రామపంచాయతీ నిధులపై ఆడిట్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ నిధులు ఏ ఏ పనులకు వినియోగించారు. వాటి రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ లక్ష్మీదేవి, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి,సర్పంచ్ రత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



డిఎల్పిఓ కు పుష్ప గుచ్చం అందజేసిన కొండాపురం గ్రామ సర్పంచ్

## ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**గడివేముల,మేజర్ న్యూస్ :** గడివేముల మండల విద్యాశాఖాధికారి మేరసునీత మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రి బాయ్ పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమా మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం రాక పూర్వము మహిళల అక్షరాస్యతకు అహర్నిశలు కష్టపడ్డారు. ఈమెను స్ఫూర్తిగా మహి ళలు మహిళా విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్ర కార్యక్రమంలో అబ్దుల్‌రవూఫ్,సుబ్బరాయుడు,రాంపుల్లారెడ్డినరసింహులు,పుల్లయ్య,శ్రీదేవి, విజయకుమారి, ప్రనిత, లక్ష్మి దేవి,వనజాక్షి, జ్యోతి, రాజామా ర్తమ్మ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే మండల విద్యాశాఖాధికారి కుమారి మేరీసునీత స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో 2025 సంవత్సరానికి సంబంధించి యుటిఎఫ్, క్యాలెండర్, డైరీ, అధ్యాపక దర్శిని మరియు వాల్ స్టిక్కర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మహిళా అధ్యక్షు రాలు శ్రీదేవి మరియు మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ హైస్కూల్లో సాత్రి బాయి పూలే జయంతి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకోని శుక్రవారం చాగలమర్రిలోని బాలుర ఉన్నత పాఠశాల, అజీం బ్రిల్లియంట్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులు ఆమే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఐడికె శాస్త్రి, గౌసులాజంలు మాట్లాడుతూ మహిళల హక్కులే మానవహక్కులని తొలిసారిగా నినదించి కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా మహిళల సకల హక్కుల పరిరక్షణ కోసం పోరాడిన అభ్యుదయవాది.సామాజిక ఉద్యమకారిని సావిత్రి బాయి పూలే గారి జయంతిని భారత ప్రభుత్వం 1997 నుండి ప్రతి ఏడాది జనవరి 3వ తేదిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. విద్యార్థినులందరూ పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, మహబూబ్బాష. నారాయణమూర్తి. సురేషప్పా, పీడి దాదాపీర్, మల్లికార్జున, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ సీజనల్ పనుల గుర్తింపుకు చర్యలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పనులకు గాను 2025-26 సంవత్సరంలలో జరుగు పనులను గుర్తించేందకు గాను మ్యాప్పు తయారు చేసి పరిశీలిస్తున్నట్లు మేజర్ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ టీఏ ఫారుక్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని చెత్త సంపద కేంద్రం వద్ద ఉపాధిహామీ పనులకు గాను ఈ ఏడాది ఎన్ని పనులు గుర్తించాలి ఏ ప్రాంతంలోపనులు చేపట్టాలి. ఆ పనులను ఏ నెలలో ఎంతమంది కూలీలు హాజరవుతారు అనే విషయంను తెలిపే మ్యాప్పు టీఏ ఫారుక్ ఏర్పాటు చేశారు. ఆ మ్యాప్ ను అధికారులు పరిశీలించారు. ఈ ఏడాది మండల వ్యాప్తంగా ఏ నెలలో ఎన్నిపనులు చేపట్టాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం



**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన వాల్మీకి రాజశేఖర్(38), సుమలత(35) దంపతులు శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. చెన్నంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్, సుమలతలు తమ గ్రామంలో ఈ నెలలో జరిగే దేవర ఉత్సవాల కోసం కొత్త బట్టలు తెచ్చుకునేందుకు అనంతపురం జిల్లా యాడికి వెళ్లి తిరిగి వసుతడగా అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వారు అక్కడికక్కడే మృతిచెందారు. మృతిచెందిన దంపతులకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

## ఇజ్‌తెమాకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలి : ఎస్పి

- ఇజ్‌తెమా ఏర్పాట్లును పరిశీలించిన జిల్లా ఎస్పీ
- డివిజన్ స్థాయి పోలీసు అధికారులతో సమీక్షించిన ఎస్పి
- నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా



ఇజ్‌తెమా పనులను పరిశీలిస్తున్న నంద్యాల జిల్లా ఎస్పి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఎంతో ఆర్భాటంగా జరిగే ఇజ్‌తెమా కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రత కల్పించి ఎలాంటి అవాంచనీయ స ంఘటనలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందని నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణ అన్నారు. శుక్రవారం పట్టణ శివార్లలో ఏర్పాటు చేసిన ఇజ్‌తెమా ప్రాంతాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఇజె తెమా ఏర్పాట్లపై నిర్వాహకులను, ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకొని భద్రత ఏర్పాట్లపై డిఎస్పీ రామాంజి నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ఇజ్‌తెమా కార్యక్రమాన్ని ముస్లీం సోదరులు అత్యధిక భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి లక్షలాదిగా ముస్లీం సోదరులు హాజరు కావడం జరుగుతుందన్నారు. డివిజన్ స్థాయి పోలీసు అధికారులు సమన్వయంతో ట్రాఫిక్, శాంతిభద్రత సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇజ్‌తెమా నిర్వాహకులతో, ఇతర శాఖ అధికారులతో సమన్వయమై ఇజ్‌తెమా ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. అనంతరం డిఎస్పి కార్యాలయంలో డివిజన్ స్థాయి పోలీసు అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి పలు అంశాలపై చర్చించి రికార్డులను పరిశీలించారు. కేసులు, నేరాలు, శాంతిభద్రతలపై ఆరాతీసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈయన వెంట డిఎస్పీ రామాంజి నాయక్, డివిజన్‌లోని సిఐలు, ఎస్‌ఐలు ఉన్నారు.

## అనురాధమ్మ సేవలు అభినందనీయం

– కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి



అనురాధమ్మ దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు ఈవోఆర్డీ అనురాధమ్మ సేవలు అభినందనీయమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. కర్నూలు ఈవోఆర్డీగా పనిచేస్తున్న అనురాధమ్మ గత ఏడాది డిసెంబర్ 31న పదవీ విరమణ పొందారు. ఈ మేరకు శుక్రవారం కర్నూలు ఎంపీపీ హాల్‌లో ఎంపీడీవో రఘునాథ్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కోడుమూరు టీడీపీ ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన ఉద్యోగ ప్రస్థానం ఒకే చోట ప్రారంభమై, అదే చోట విరమణ పొందడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆమె శేష జీవితం ప్రశాంతంగా గడపాలన్నారు. అనంతరం అనురాధమ్మ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్మరంలో డీపీవో భాస్కర్, కర్నూలు మండల స్పెషలాఫీసర్ శ్రీనివాసరావు, డిప్యూటీ డీఈవో హనుమంతరావు, పీఆర్‌డీ కర్రన్న, విశ్రాంత జడ్పీ సీఈవో జైపారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## వైసీపీలో జోష్

- పలువురికి జిల్లా పదవులు
- జిల్లా ఉపాధ్యక్షులుగా అమీర్
- ప్రధాన కార్యదర్శిగా సోమశేఖర్‌రెడ్డి



జిల్లా ఉపాధ్యక్షులుగా డాల్‌మిల్లు అమీర్



ప్రధాన కార్యదర్శిగా సోమశేఖర్‌రెడ్డి



అధికార ప్రతినిధిగా అనిల్ అమృతరాజ్

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేపట్టిన తర్వాత ప్రతిపక్ష వైసీపీ పార్టీపై దృష్టి పెట్టింది. కొత్త జిల్లా నంద్యాల జిల్లాలో పలువురికి జిల్లా పదవుల్లో నియమించింది. నంద్యాల నియోజకవర్గం నుంచి జిల్లా ఉపాధ్యక్షులుగా దాల్ మిల్లు అమీర్, ప్రధాన కార్యదర్శిగా సోమశేఖరరెడ్డి, అధికార ప్రతినిధిగా అనిల్ అమృతరాజ్‌లను నియమించింది. సెక్రటరీ ఆర్గనైజర్‌గా అజ్మీర్ ఖాన్, హరి ప్రసాద్, కార్యదర్శి యాక్టివ్‌గా శీలం శివనాగిరెడ్డి, ముక్కమళ్ళ అశోక్‌రెడ్డిలను నియమించింది.

## కోసిగిలో నిలిచిపోయిన జార్ఖండ్ ఎక్స్‌ప్రెస్

- ఏసి బోగిలో అలజడి
- రైల్‌ను ఆపిన పైలెట్‌లు
- 40నిమిషాలపాటు నిలిపివేత
- వాహనదారులకు ఇబ్బందులు



**కోసిగి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోసిగిలో జార్ఖండ్ ఎక్స్‌ప్రెస్ రైలు కోసిగిలో నిలిచిపోవడం జరిగింది. వాస్కోడిగామా నుండి జాషిద్‌కు బయలుదేరే 17321 నెంబర్‌గల రైలు కోసిగి మీదుగా వెళుతుండగా ఏసిలో కొద్దిగా అలజడికావడంతో స్వల్ప మంటలు చెలరేగినట్లు అనుమానాలు రావడంతో రైలును కోసిగిలో ఆపివేయడం జరిగింది. దాదాపుగా 40నిమిషాలపాటు కోసిగిలో నిలిచిపోవడంతో వాహనదారులకు జాలా ఇబ్బందిగా మారింది. ఆ రైలు కోసిగిలోని రైల్వేగేటు సమీపంలోనే ఆగిపోవడంతో 40నిమిషాలపాటు గేటు తెరవకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే డ్రైవర్లు వెంటనే అప్రమత్తం కావడంతో ఈ ప్రమాదం తప్పినట్లు తెలుస్తుంది. అయితే రాయచూరు స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో అక్కడ ఉండే రైల్వే సాంకేతిక అధికారులు రాయచూరుకు చేరుకోవాలని మరమ్మత్తులు చేపడుదామని చెప్పడంతో రైలు సాయంత్రం 5గం.ల 40నిమిషాలకు బయలుదేరడం జరిగింది. దీనితో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.

## భారతదేశ తొలి మహిళా సంఘ సంస్కరిణి సావిత్రిభాయిపూలే

– కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** సమాజంలోని కులతత్వం, పురుషాధిక్యత ధోరణులు కలిగిన చాలమంది పండిత మేధావులందరికీ కూడా సావిత్రిభాయి కేవలం జ్యోతి రావుపూలే భార్యగా మాత్రమే తెలుసని, కానీ సావిత్రిభాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కొనియాడారు. నగరలలోని బిక్యాంపులో ఏర్పాటు చేసిన సావిత్రిభాయిపూలే 195వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ముందుగా సావిత్రిభాయి పూలే విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపి బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో సావిత్రిభాయి ప్రాముఖ్యత చాలా గొప్పది అన్నారు. ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి అన్నారు. వితంతువులకు వివాహాలు చేశారన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు మాట్లాడుతూ సావిత్రిభాయిపూలే భర్త సహకారంతో విద్యను నేర్చుకొని మహిళా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. సావిత్రిభాయిపై వేధింపులు, భౌతిక దాడులు జరిగినా ఆమె ధైర్యంగా ఎదుర్కొని నా విధిని నేను నిర్వహిస్తున్నాను అని చెప్పేది అన్నారు. 1852లో మహిళా సేవ మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారన్నారు. టీడీపీ మహిళా జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ మాట్లాడుతూ వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారన్నారు. సావిత్రిభాయి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి బాలికల విద్యాబోధనకు అంకితం చేసిందన్నారు. సావిత్రిభాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, చక్కటి ఆలోచనలు, త్యాగం, సేవ నిబద్ధత కలిగిన మహిళ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కురువ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు రామక్రిష్ణ, వెంకటరాముడు, నాయిబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.విజయకుమార్, కార్పొరేటర్ నారాయణమ్మ, టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వెంపెంట రాంబాబు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణజీవరావు, నంద్యాల జిల్లా జాతీ బీసీ సంక్షేమ సంఘం ఇన్‌చార్జి నాగేంద్రయాదవ్, మహిళా నాయకురాళ్లు రాయలసీమ శకుంతల, భారతి, రాధమ్మ, వడ్డెర బాలాజీ, కప్పట్రాళ్ల మహేష్‌నాయుడు, రజక సంఘం నాయకులు, నాగరాజు, ఉప్పరి సంఘం నాయకులు ఉప్పరి శివన్న, బెసత సంఘం నాయకులు పీజీ వెంకటేష్, విద్యార్థి సంఘం నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

## నీటి వనరుల ఆక్రమణలను తొలగించాలి: జేసీ నవ్య



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ

**కర్నూలు, మేజర్ న్యూస్‌ప్రతినిధి :** జిల్లాలో నీటి వనరుల ఆక్రమణలను తొలగించే చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య నీటి వనరులు మరియు చెరువు భూముల జిల్లా స్థాయి పరిరక్షణ కమిటీ సభ్యులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో నీటి వనరులు మరియు చెరువుల భూముల జిల్లా స్థాయి పరిరక్షణ కమిటీతో జేసీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు, వాటి సమీపంలో ఎలాంటి ఆక్రమణాలు ఉన్నా, వాటిపై సర్వే చేసి పూర్తి వివరాలను ఈ నెల 5వతేదీలోపు సమర్పించాలని ఆదేశించారు. అక్కడ నిర్మానాలు తాత్కలికంగా ఉన్నదా? పర్మినంఎట్‌గా ఉండేలా నిర్మించారా? అన్న విషయాలను సేకరించాలన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలన్నారు. మున్సిపాలిటీల్లో ఆక్రమణలపై కూడా నివేదిక ఇవ్వాలని జేసీ అధికారులను ఆదేశించారు. నీటి వనరుల సమీపంలో బఫర్‌జోన్ గుర్తించి ఆ ప్రాంతాల్లో స్టోన్ ప్లాంటేషన్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్, డీపీవో భాస్కర్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉన్నతాధికారులు



మంత్రి బి.సికి శుభాకాంక్షలు తెల్పుతున్న ఎపీ ఎన్.జి.ఒస్ బృందం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డిని అమరావతి సచివాలయంలోని పలువురు ఉన్నతాధికారులు ఈ.ఒలు కలిసి వారికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఎపీ మారిటైం బోర్డు సి.ఈ.ఒ ప్రవీన్ ఆదిత్య, ఆర్.అండ్.బి చీఫ్ ఇంజనీర్ మాధవి సుకన్య, ఎపిఎన్.జి.ఒ జె.ఎ.సి అసోషియేషన్ సభ్యులు మరికొంత మంది ఆయనను కలిసి శుభాకాంక్షలను తెలిపారు.